TITLE CODE: APTEL16281
తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 211 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, జులై 02, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా ఉంటాం

**ఆఖరిశ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తా**
**చంద్రబాబు అనుభవమే రాష్ట్రానికి శ్రీరామరక్ష**
**గ్రామాల్లో మంచినీటి సమస్యను పరిష్కరిస్తా**
**పిఠాపురానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చాకే ఊరేగించండి**
**జనసేన వీరమహిళలతో ఆత్మీయ సమావేశంలో పవన్ కళ్యాణ్**



**పిఠాపురం,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా ఉంటామని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పొట్టి శ్రీరాములు బలిదానం వల్లే మనకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. డొక్కా సీతమ్మ సేవల్ని మనమంతా నిత్యం స్మరించుకోవాలి. ఆమె పేరుతో కూడా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి. సమాజానికి ఏదైనా ఇవ్వాలనే ఆలోచనతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. ఆఖరిశ్వాస వరకు ప్రజల కోసమే పనిచేస్తానని అన్నారు. పవన్ కల్యాణ్ పిఠాపురంలో పర్యటించారు. గొల్లప్రోలులో జనసేన వీరమహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇప్పుడు నేను కేవలం ఎమ్మెల్యేను మాత్రమే కాదు.. ఎన్డీయేకు అండగా నిలబడ్డ వ్యక్తిని. పిఠాపురం అభివృద్ధికి ఏం చేయగలనా అని నిత్యం ఆలోచిస్తున్నా. పిఠాపురాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తా. పిఠాపురానికి అంతర్జాతీయ గుర్తింపు వచ్చాకే నన్ను ఊరేగించండి' అన్నారు. 'కేంద్ర పథకం జల్ జీవన్ మిషన్ గురించి అధికారులతో మాట్లాడా. ఈ మిషన్‌కు కేంద్రం నుంచి బాగా నిధులు వస్తాయి. రాష్ట్ర వాటా ఇస్తే చాలు.. కేంద్రం నుంచి పూర్తిగా నిధులు వస్తాయి. కీలకమైన గ్రామీణాభివృద్ధి శాఖ పనులను గత పాలకులు విస్మరించారు. మండుటెండల్ని సైతం లెక్క చేయకుండా ఎన్నికల్లో నా కోసం పనిచేశారు. ఏమిచ్చి జనసైనికుల రుణం తీర్చుకోగలను. నేను అనుకున్న ఆశయం కోసం మీరంతా చేతులు కలిపినందుకు ఎన్నిసార్లు శిరస్సు వంచి నమస్కరించినా ఆ కృతజ్ఞత సరిపోదు. అరాచక పాలన, దాష్టీకాలను ఎదురొడ్డి మరీ నిలబడ్డారు. మీరంతా జనసేనకు బలం ఇవ్వడం కాదు.. ఐదుకోట్ల మంది ప్రజలకు బలాన్నిచ్చారు. జనసేన నేతలు లేని ఊరుంటుందేమో నాకు తెలియదు గానీ.. జనసైనికులు, వీరమహిళలు లేని ఊరుండదని పవన్ వ్యాఖ్యానించారు. నావి కీలక శాఖలు. గెలిచాక ఎందుకు రాలేదంటే నాకు ▶ (మిగతా 2వ పేజీలో..)



## విభజన సమస్యలపై కూర్చుని మాట్లాడుకుందాం

**ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు ప్రాముఖ్యం ఇద్దాం**
**తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి చంద్రబాబు లేఖ**





**అమరావతి,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలపై చర్చించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేద్దామంటూ ఎపి సిఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారం, ఇరు రాష్ట్రాల పురోగతి, రాష్ట్రాల మధ్య సహకారం అంశాలపై రేవంత్ రెడ్డితో కలిసి పని చేసేందుకు తాను ఎదురుచూస్తుంటానంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలకమైన లేఖ రాశారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా మీరు చేస్తున్న విశేషమైన కృషికి అభినందనలు తెలియజేస్తున్నాను. మీ అంకితభావం, నాయకత్వం తెలంగాణ పురోగతి, అభివృద్ధికి గొప్ప సహకారం అందిస్తున్నాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయాక ఏర్పడ్డ విభజన సమస్యలను పరిష్కరించు కోవడం కోసం లేఖ రాసినట్లు చంద్రబాబు తెలిపారు. తెలుగురాష్ట్రాల ప్రయోజనం కోసం విభజన సమస్యల పరిష్కారం దిశగా సమావేశం ఏర్పాటు చేయాలని చంద్రబాబు ప్రతిపాదించారు. తద్వారా విభజన సమస్యలపై చర్చించుకుందామని.. పొరుగు రాష్ట్రాలుగా పరస్పర సహకారాలు అందించుకుందామని చంద్రబాబు తెలిపారు. తనదైన ముద్ర వేస్తూ పరిపాలన సాగిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు. మీ చిత్తశుద్ధి, నాయకత్వ పటిమ తెలంగాణ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయి. తెలుగు రాష్ట్రాలకు ముఖ్య మంత్రులుగా ఉన్న మనం రెండు రాష్ట్రాల సమగ్ర, సుస్థిర అభివృద్ధి కోసం పరస్పరం సహకారం అందించుకోవాలి. ఇప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయి 10 ఏళ్లు గడిచాయి. పునర్విభజన చట్టం ప్రకారం ఇంకా ఎన్నో సమస్యలు పరిష్కారం కావాల్సి ఉండగా అవన్నీ ఇంకా పెండింగ్‌లోనే ఉండిపోయాయి. వాటి కారణంగా మన రెండు రాష్ట్రాల్లో సంక్షేమం, ఇతర అంశాలకు అడ్డంకిగా మారుతోంది. వీటన్నింటిని మనం కూర్చొని పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకోసం జూలై 6న శనివారం మధ్యాహ్నం మీ ప్రాంతంలో సమావేశం ఏర్పాటు చేసుకొందామని నేను ప్రతిపాదిస్తున్నాను. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కీలకమైన సమస్యలు ఇలా ముఖాముఖి సమావేశంలో కూర్చొని చర్చించుకుంటేనే పరిష్కారం అవుతాయి. ఇరు రాష్ట్రాలకు లబ్ధికలిగే విధంగా పరస్పరం సహకరించుకోవాలి. మన భేటీ సత్ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నాను' అని చంద్రబాబు లేఖలో రాశారు.

## లద్దాఖ్ దుర్ఘటనలో ఎపికి చెందిన ముగ్గురు

**జవాన్ల భౌతికకాయాలు గన్నవరం చేరిక**
**ఘనంగా నివాళి అర్పించి స్వస్థలాలకు తరలింపు**
**జవాన్ల మృతిపై తీవ్ర ఆవేదన చెందిన సిఎం చంద్రబాబు**

2





## విపత్తుల నిర్వహణ ఇక హైడ్రాగా మార్పు

**విభాగానికి కీలక బాధ్యతలు అప్పగించాలని నిర్ణయం**
**పరిధిని అవుటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరణ**
**అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు**

**హైదరాబాద్,జూలై1(పీపుల్స్ మోటివేషన్) :**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగానికి అత్యంత కీలక బాధ్యతలు అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. అందుకు అనుగుణంగా వ్యవస్థాగత మార్పులతో పాటు, బాధ్యతల పంపిణీ జరగాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో సోమవారం సాయంత్రం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, హెచ్ఎండీఏ, మూసీ డెవెలప్మెంట్ అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ భౌగోళిక పరిధిని విస్తరించనున్న దృష్ట్యా విపత్తుల (2వ పేజీలో..)






## పోలీసులకు మంత్రి భార్య హుకూం

**వైరల్‌గా మారిన వ్యాఖ్యలు**
**సిఎం చంద్రబాబు ఆగ్రహం..మంత్రికి మందలింపు**

**కడప,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ పోలీసులపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హుకుం జారీ చేశారు. తన వెంట స్థానిక ఎస్ఐ రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్‌లో పోలీసులపై జులుం ప్రదర్శించారు. మంత్రి భార్య మాట్లాడిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మంత్రి రాంప్రసాద్ రెడ్డి సతీమణి ప్రవర్తించిన తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులతో మంత్రి భార్య హరితా రెడ్డి మాట్లాడిన తీరును సీఎం తప్పుపట్టారు. ఈ ఘటన తన దృష్టికి రావడంతో మంత్రితో ఫోన్‌లో మాట్లాడి వివరణ కోరారు. అధికారులు, ఉద్యోగుల పట్ల అంతా గౌరవంగా మసలుకోవాలని... ఇలాంటి వైఖరిని సహించేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఏ స్థాయి వారు వ్యవహరించినా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఘటనపై మంత్రి రాం ప్రసాద్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకుంటానని ముఖ్యమంత్రికి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ఒకేరోజు 95శాతం పెన్షన్ల పంపిణీ

**అధికారులను అభినందించిన సిఎం చంద్రబాబు**

**అమరావతి,జూలై1(పీపుల్స్ మోటివేషన్) :**



రాష్ట్ర చరిత్రలో నేడు రికార్డు స్థాయిలో పింఛన్ల పంపిణీగతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 95 శాతం పింఛన్ల అందజేత కార్యక్రమం సాగింది. అధికారులు, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో రికార్డు సృష్టించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక్క రోజులోనే 95 శాతం పైగా పింఛన్లు పంపిణీ చేసి సరికొత్త రికార్డును సెట్ చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలి నెలలోనే ఒకేరోజులో 95 శాతం పైగా పింఛన్లు పంపిణీ చేయడంపై అధికార యంత్రాంగాన్ని, ఇంటింటికీ పింఛను పంపిణీలో నేరుగా పాల్గొన్న గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. గత ప్రభుత్వంలో ఎప్పుడూ ఒక్క రోజులో ఈ స్థాయిలో పింఛన్ల పంపిణీ జరగలేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. సమర్థ నాయకత్వం ఉంటే ఉద్యోగులు ఎంత అద్భుతంగా పనిచేయగలరు అనేది పింఛన్ల పంపిణీతో మరోసారి రుజువు అయ్యిందని సిఎం అన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ సిఎం అభినందనలు తెలిపారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు తీర్చడంలో ప్రభుత్వ ఉద్యోగుల సహకారం ప్రభుత్వానికి ఎంతో అవసరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## విపత్తుల నిర్వహణ ఇక హైడ్రాగా మార్పు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణ విభాగం పరిధిని కూడా అవుటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ, దాని చుట్టూ ఉన్న 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, 33 గ్రామ పంచాయతీల వరకు ఈ విభాగం సేవలు అందించేందుకు అవసరమైన మార్పులు చేయాలని సూచించారు. ఇకపై ఈ విభాగాన్ని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ ప్రొటెక్షన్ (హైడ్రా) అని పేరు పెట్టాలని ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నారు. డీఐజీ స్థాయి అధికారి ఈ విభాగానికి డైరెక్టర్గా, ఎస్పీ స్థాయి అధికారులు అడిషనల్ డైరెక్టర్లుగా ఉండేలా చూడాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, వాటర్ బోర్డు, సిటీ ట్రాఫిక్, వివిధ విభాగాల నుంచి ప్రత్యేక టీమ్లు ఈ విభాగంలో నియమించాలని సూచించారు. కేవలం వరదలు, ప్రమాదాలు సంభవించినప్పుడే కాకుండా ఇకపై విపత్తుల నిర్వహణ విభాగం సిటీ ప్రజలకు నిరంతరం సేవలు అందించేలా పునర్వవస్థీకరణ జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నగరంలో ప్రజలు ఎదుర్కునే సమస్యలన్నింటిలో హైడ్రా క్రియాశీలంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. దాదాపు రెండు వేల కిలోమీటర్ల జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న చెర్వులు, కుంటలను పరిరక్షించటం, సిటీలోని నాలాలు, ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురవకుండా కాపాడే కీలక బాధ్యతలను ఈ విభాగమే చేపట్టాలని నిర్ణయించారు. దీంతో పాటు హోర్డింగులు, ఫ్లెక్సీల నియంత్రణ, తాగు నీటి పైపులైన్లు, విద్యుత్తు సరఫరా లైన్లు, డ్రైనేజీలు, వరద నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ వ్యవహారాలన్నింటిలోనూ ఈ విభాగం సేవలను అందిస్తుంది. అందుకు వీలుగా ఈ విభాగం పునర్వ్యవస్థీకరణ, సిబ్బంది, విధులు, నిధుల కేటాయింపు, బాధ్యతలపై ముసాయిదా సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. ÷జొసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ ప్రాజెక్టు హైదరాబాద్ సిటీకి అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చేలా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు. హైదరాబాద్ సిటీలోని చారిత్రక ప్రాధాన్యమున్న కట్టడాలు, శిథిలమైన నిర్మాణాలను పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. సిటీ లైబ్రరీ, చార్మినార్ సమీపంలోని ఆయుర్వేద హాస్పిటల్, నిజామిమా అబ్జర్వేటరీ, గుడిమల్కాపూర్ కోనేరు లాంటి వివిధ చారిత్రక ప్రదేశాలపై జీహెచ్ఎంసీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ను ప్రదర్శించింది. వాటిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న వివిధ మార్గాలను అన్వేషించాలని సీఎం సూచించారు. వీటిలో మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో అనుసంధానం చేసేందుకు వీలైన వాటిని గుర్తించి, అందులోనే జోడించాలని సీఎం సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రాపాలి, జీహెచ్ఎంసీ విజిలెన్స్ విపత్తు నిర్వహణ కమిషనర్ ఏవీ రంగనాథ్, హైదరాబాద్ వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఏపీలో మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం

**రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన**

**విశాఖపట్నం,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఏపీ రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించారు. విశాఖలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. విశాఖలోని మద్దిలపాలెం ఆర్టీసీ డిపోలో 3 నూతన బస్సులను ప్రారంభించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పలువురు ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..లాభ నష్టాలతో ప్రమేయం లేకుండా సిబ్బంది సేవలు అందిస్తున్నారన్నారు. ఆర్టీసీపై తనకు పూర్తి అవగాహన ఉందని చెప్పారు. సంస్థలో మరింత పురోగతి సాధిద్దామని తెలిపారు. కార్మికుడు – ప్రయాణికుడు రెండు కళ్లు లాంటి వారని చెప్పారు. కార్మికుడు సంతోషంగా ఉంటేనే సంస్థ బాగుంటుందని అన్నారు. నష్టాలు వచ్చాయని వదిలేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వం కాదని స్పష్టం చేశారు. గతంలో అభివృద్ధి కుంటిపడిందన్నారు. ఏపీ ఆర్టీసీకి వేలాది కోట్ల ఆస్తులు ఉన్నాయన్నారు. ఆస్తులను అమ్ముకోవడం గత ప్రభుత్వం పనితనమని విమర్శించారు. కార్గో, కొరియర్ సర్వీస్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. వచ్చే ఐదేళ్లలో అన్ని ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశ పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. తాము వెనుకడుగు వేయమని కార్మికుల న్యాయపరమైన డిమాండ్లు నెరవేరస్తామని హామీ ఇచ్చారు. 1400 కొత్త బస్సులు ఏపీకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లు అందరికీ అందుబాటులో ఉంటానని మాటిచ్చారు. ఒక్కో జోన్లో రెండు నెలలకు ఒకసారి పర్యటిస్తానని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎపి పునర్నిర్మాణానికి సహకరించండి

**లోక్సభలో ఎంపి లావు కృష్ణదేవరాయలు**

**న్యూఢిల్లీ,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ పునర్నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణదేవరాయలు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాల తీర్మానం సందర్భంగా లోక్ సభలో మాట్లాడారు. ఏపీ ప్రజలు 90శాతం సీట్లు,56 శాతం ఓట్లతో ఎన్డీఏ కూటమిని గెలిపించారని చెప్పారు. ఏపీ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. పోలవరం,అమరావతి నిర్మాణం వేగంగా పూర్తి చేయడానికి నిధులు ఇవ్వాలని కోరారు. ఏపీకి రావాల్సిన రెవిన్యూ గ్రాంట్స్ విడుదల చేయాలని అన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన విద్యాసంస్థల నిర్మాణం వేగంగా చేయాలన్నారు. వైజాగ్ –చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పూర్తి చేస్తే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని లావు కృష్ణదేవరాయలు పేర్కొన్నారు.

# లద్దాఖ్ దుర్ఘటనలో ఎపికి చెందిన ముగ్గురు






**జవాన్ల భౌతికకాయాలు గన్నవరం చేరిక**

**ఘనంగా నివాళి అర్పించి స్వస్థలాలకు తరలింపు**


**జవాన్ల మృతిపై తీవ్ర ఆవేదన చెందిన సిఎం చంద్రబాబు**

విజయవాడ,జూలై1(పీపుల్స్ మోటివేషన్): జమ్మూకాశ్మీర్లో జరిగిన ప్రమాదంలో ఏపీకి చెందిన ముగ్గురు జవాన్లు వీరమరణం పొందారు. లద్దాఖ్ లో నది దాటుతూ యుద్ధట్యాంక్ కొట్టుకుపోయిన ఘటనలో ప్రాణాలు కోల్పోచిన వారిలో ఎపికి చెందిన ముగ్గురు జవాన్లు ఉన్నారు. అందులో కృష్ణాజిల్లా పెడన మండలం చేవెంద్రకు చెందిన సాదరబోయిన నాగరాజు, బాపట్లజిల్లా జిల్లాకు చెందిన సుభాన్ ఖాన్, ప్రకాశంజిల్లాకి చెందిన ఎం.ఆర్కే రెడ్డి ఉన్నారు. వారి పార్థివదేహాలకు ఎయిర్ పోర్టు టెర్మినల్ వద్ద ఆర్మీ లాంఛనాలతో అధికారులు నివాళులర్పించారు. గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రత్యేక ఆర్మీ వాహనాల్లో పార్థివ దేహాలను స్వస్థలాలకు తరలించారు. కాగా.. తూర్పు లద్దాఖ్ లోని సాసర్ బ్రాంగ్సా సమీపంలో షియోక్ నదీప్రవాహంలో ఆర్మీ ట్యాంక్ కొట్టుకుపోయిన ప్రమాదంలో ఐదుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం రాత్రి వారు టీ 72 యుద్ధ ట్యాంక్ పై నదిని దాటుతుండగా, అకస్మాత్తుగా నీటిమట్టం పెరగడంతో, ఆ ప్రవాహంలో ట్యాంకు కొట్టుకుపోయింది. ఆ ట్యాంక్ లో ఉన్న జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (ఏఅక్ష) సహా ఐదుగురు భారత ఆర్మీ (ంఖీఓజ) జవాన్లు నీటిలో మునిగిపోయి చనిపోయారు. యుద్ధ ట్యాంక్ లతో నదిని దాటే విషయంలో శిక్షణ పొందుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. దౌలత్ బేగ్ ఓల్డీ ప్రాంతంలో జరిగిన సైనిక శిక్షణ కార్యక్రమం నుంచి వైదొలగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని రక్షణ శాఖ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. సహాయక బృందాలు సంఘటనా స్థలానికి వెంటనే చేరుకున్నప్పటికీ నదీ ప్రవాహం, నీటి మట్టం తీవ్రంగా ఉండటంతో వారిని కాపాడలేకపోయారని వెల్లడించింది. తూర్పు లద్దాఖ్ లో విధులు నిర్వహిస్తూ ఐదుగురు వీర జవాన్లను కోల్పోవడంపై భారత సైన్యం విచారం వ్యక్తం చేసిందని, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. అందులో ఏపీకి చెందిన జవాన్లు ముగ్గురు ఉన్నారు. వీరి భౌతిక కాయాలు గన్నవరం చేరుకున్నాయి. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు ఏపీ సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. లద్దాఖ్లోటీ–72 యుద్ధ ట్యాంకు కొటళట్టుకుపోయిన ఘటనలో రాష్ట్రానికి చెందిన జవాన్లు రామకృష్ణారెడ్డి, నాగరాజు, సుభాన్ ఖాన్ మృతి పట్ల ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. లద్దాఖ్లో నదిదాటే ప్రయత్నంలో సైనికులు చనిపోయారన్న ఘటన తనను కలచివేసిందన్నారు. లద్దాఖ్లో జరిగిన ప్రమాదంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు జవాన్ల మృతి పట్ల మంత్రి లోకేశ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జవాన్ల కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని లోకేశ్ హామీ ఇచ్చారు. ఈ ముగ్గురు జవాన్ల పార్థివదేహాలను గ్వాలియర్ నుంచి విజయవాడకు ఎయిర్ఫోర్స్ విమానంలో తీసుకొచ్చిన అధికారులు.. వారి స్వస్థలాలకు తరలించారు. సుభాన్ఖాన్ పార్థివ దేహాన్ని రేపల్లె మండలం ఇస్లాంపూర్కు తీసుకెళ్లగా.. అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. సుభాన్ఖాన్కు మంత్రి అనగాని సత్యప్రసాద్, ఆర్మీ అధికారులు నివాళులర్పించారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఊరేగింపులు ఇష్టం లేదు. నేరుగా పనిలోకి వెళ్ళలనుకున్నా. కృతజ్ఞత పెన్షన్లు ఇవ్వడం ద్వారా చాటాలనుకున్నా. నా శాఖలపై అధ్యయనం మొదలుపెట్టాను. దివ్యాంగులు గతంలో చాలా నష్టపోయారు. పీఆర్ శాఖలో అడ్డగోలుగా వైసిపి నిధులు మళ్లించింది. నా శాఖలో నా వైపు అవినీతి ఉండదు. గోదావరి జిల్లాల్లో అనేక చోట్ల 80 శాతం చేపల చెరువులు.. కానీ తాగడానికి నీళ్లు లేవు. జల్ జీవన్ మిషన్కు కేంద్రం నిధులు ఇస్తుంది. కానీ గత వైసీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదు. రుషికొండలో విలాస భవనం అవసరమా? నా కొత్త క్యాంప్ ఆఫీస్కు నా ఫర్నిచర్ నేనే తెచ్చుకుంటా అని చెప్పా. నా శాఖలో ఆర్థిక అక్రమాలు చాలా చేశారు. మేము అద్భుతాలు చేస్తాం అని చెప్పము. కానీ జవాబుదారీతనం గా ఉంటాం అని పవన్ స్పష్టం చేశారు. పిఠాపురంలో తాగునీటి సమస్య తీర్చాలన్నారు. పెన్షన్లు ఇంకా అందని వారికి అందేలా చూస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గాల్లో పంచాయతీలను ఎంచుకుని పారిశు ధ్యం, తాగునీటి సమస్య తీర్చుతామన్నారు. పనిచేసి



నియోజకవర్గంలో విజయయాత్ర చేస్తానన్నారు. ప్రజల మన్ననలు పొందాక తనకు తాను ఎమ్మెల్యే గా ప్రకటించుకుంటానని వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్గా తీర్చిదిద్దుతామన్నారు. చంద్రబాబు అపార అనుభవం వలనే ఈరోజు పెన్షన్లు ఇవ్వగలిగామని చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వ అరాచకాలు సరిదిద్ది రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లగలిగేది చంద్రబాబే అని అన్నారు. ప్రజలు తనకు సుస్థిర స్థానం ఇచ్చారన్నారు. ప్రభుత్వం రాగానే అన్ని సమస్యలు చిటికెలో పరిష్కారం కావని వెల్లడించారు. కూటమికి ఓటు వేయకపోయినా అర్హత ఉంటే పెన్షన్ వస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్లు పెన్షన్ల కోసం ఒక్కొక్కరి వద్ద రూ.300 వరకు లంచం తీసుకున్నారని ఆరోపించారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఆగిపోతాయని ప్రచారం చేశారని మండిపడ్డారు. కానీ కూటమి ప్రభుత్వంలో సచివాలయాల ద్వారా చాలా వేగంగా పంచామన్నారు. కానీ ఎక్కడైనా పెన్షన్లు ఆగాయా అని ప్రశ్నించారు. అధికార వ్యవస్థను వైసీపీ నిర్వీర్యం చేసిందని విమర్శించారు. మళ్ళీ తాము వ్యవస్థలను బాగు చేస్తున్నామన్నారు. పౌరసరఫరాల శాఖలో ఎన్ని వేల టన్నుల బియ్యం పట్టుకున్నారో తెలుసుకదా అని అన్నారు. గోడౌన్లో ఎంత బియ్యం పెట్టుకున్నారో తెలుసుకదా అని తెలిపారు. అది ప్రజల డబ్బన్నారు. ఇది కరక్షన్ ప్రభుత్వమన్నారు. 'వైసీపీ ఇంకా మమ్మల్ని తిడుతున్నా మేము మాట్లాడడం లేదు. కానీ మీ అవినీతి బయటకు తీస్తాం. చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. ఇన్నో వందల కోట్లు సంపాదించాను నేను సినిమాల్లో. అలాంటి నేను పంచాయతీ శాఖలో నాలుగు గంటలు కూర్చుంటే చాలా అవినీతి కనిపించింది అని తెలిపారు. అసెంబ్లీ సీట్లలో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించినట్లే రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రక్షిత నీరు అందిస్తామన్నారు. అరకు వెళ్లి అన్ని గ్రామాలు చూడాలని.. అక్కడ ప్రజల సమస్యలు అన్ని చూసి పరిష్కరించాలి అనుకుంటున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా







**పెన్షన్ల పంపిన కార్యక్రమంలో పాల్గొన్న పత్తికొండ నియోజకవర్గం శాసన సభ్యులు కేఈ.శ్యామ్ కుమార్**

**పత్తికొండ, జూలై 01 (పీపుల్స్ మోటివేషన్):–**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏవైతే ఉన్నాయో వాటిని అన్నిటిని దశలవారీగా అమలై విధంగా పాలను మొదలైందని జూలై 1వ తేదీన 7000 రూపాయలు పెన్షన్ కానుకను గ్రామ సచివాలయం అధికారులు,టిడిపి నాయకులు కలిసి ఇంటిదగ్గరకే వెలి పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించగా సోమవారం పత్తికొండ అసెంబ్లీ ఎమ్మెల్యే కేఈ.శ్యామ్ కుమార్ ఆద్వర్యంలో పత్తికొండ మండల పరిదిలోనే ముందుగా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలో కొండగేరి, హెూసూరు, పందికొన, చందోలి, చక్రాల పులికొండ, కనకదిన్నె దూదెకొండ, దేవనబండ తదితరు గ్రామాలతోపాటు, మద్దికేర,పెరవలి,తుగ్గలి, జొన్నగిరి నందు పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా ఎమ్మెల్యే కేఈ.శ్యాంబాబు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో జగన్ వెయ్యి రూపాయలును ఐదు సంవత్సరాలు పెంచడం జరిగింది మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకే సంవత్సరంలోనే 4000 పెంచారు అలాగే ముందు మూడు నెలల 3000 తో కలిపి 7000 పింఛన్ పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. దేశ చరిత్రలో తొలిసారిగా ఒకే రోజు పింఛన్ల కోసం రూ.4408 పంపిణీ చేశారన్నారు. దివ్యాంగులకు ఎన్నడు లేనివిధంగా పెన్షన్ను రూ.3000 నుంచి రూ.6000 పెంచడం, తీవ్రమైన అనారోగ్యంతో వీల్ చైర్ లేదా మంచానికే పరిమితమైన వారికి పెన్షన్ను రూ.5000 నుంచి ఏకంగా రూ. 15000 పెంచడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాంబశివారెడ్డి,రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు పి.రామానాయుడు, శ్రీధర్ రెడ్డి.నరసింహ చౌదరి.కృష్ణ.ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాలు, కొట్టాల రవి,బత్తిన లోక్ నాథ్,శ్రీనివాస్ గౌడ్,జూటూర్ ఈశ్వరప్ప,విజయ్ మోహన్ రెడ్డి,సోమ్లానాయక్,బ్రహ్మయ్య,భాస్కర్, నాగేషు.చక్రాల రామానాయుడు.రామిరెడ్డి. సురేష్ కుమార్, మహబూబ్ బాషా, బాబర్ మనోహర్,కాశినాథ్.గోవిందు.మహిళలు శాంతికుమారి, ఈరమ్మ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । జులై । 02 । 2024
జనరల్ న్యూస్
03

# బాలికల విద్యాను ప్రోత్సాహించండి

**ప్రభుత్వ విద్యాసంస్థలు గురుకుల,కేజీబీవీ,ఆదర్శ పాఠశాలల్లో సీట్లు పెంచాలి**

**మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్**

**దేవనకొండ, జులై 01 (పీపుల్స్ మోటివేషన్):-**




ప్రభుత్వ విద్యాసంస్థలైన గురుకుల, కేజీబీవీ,ఆదర్శ పాఠశాలల్లో సీట్లు పెంచాలని,మండల కేంద్రంలో బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.శరత్ కుమార్ కోరారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం మండల తహశీల్దార్ ఈశ్వరయ్య శెట్టి కి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే కరువు, కాటకాలతో సతమత మవుతున్న కర్నూలు జిల్లా అత్యంత వెనకబడిన ప్రాంతమని అన్నారు.రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి ఉందని, ఉపాధి లభించక ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని అన్నారు.ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళే సందర్భంలో వారి పిల్లలను ఇంటి దగ్గరే వదిలి వెళు న్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్న,ఉండేందుకు వసతి కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలల్లో చదివించే స్తోమత లేక,తల్లిదండ్రులతో పాటు పిల్లలను ఉపాధి కి తీసుకెళ్తే,పిల్లలు కూడా బాలకార్మికులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లాలో ఇప్పటికే విద్యాప్రమాణ స్థాయిలు తగ్గిపోయాయని,నిరక్షరాస్యత ఎక్కువగా ఉందని అన్నారు.నిరక్షరాస్యత తగ్గించేందుకు నూతన విద్యాసంస్థలు ఏర్పాటుకు చర్యలు తీసుకోకుండా ఉన్న విద్యాసంస్థలను,వసతి గృహాలను మూసివేయడం జరుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేజీబీవీ పాఠశాల యొక్కగదులు నిధులు లేక నిర్మాణం పూర్తి అవ్వకుండా,మధ్యలోనే ఆగిపోయిందని అన్నారు.కావున జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ విద్యాసంస్థలైన గురుకుల,కేజీబీవీ,ఆదర్శ పాఠశాలల్లో సీట్లు పెంచి,బాల,బాలికల విద్యాను ప్రోత్సాహించాలని, అదేవిధంగా మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని,కేజీబీవీ పాఠశాల గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో విద్యార్థులు, తల్లిదండ్రులను కలుపుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు మధు,భాస్కర్, నాయకులు శశి,మహేష్,రాము,విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులు లేని విద్యార్థులు కస్తూర్బాలో చదువుకోవడానికి అర్హత లేదా

**కస్తూర్బాలో అడ్మిషన్ పొందాలంటే రాజకీయ నాయకుల అనుమతి కావాలా**

**అంత ఆన్లైన్ అంటూ తల్లితండ్రులు లేని విద్యార్థులకు అన్యాయం చేస్తున్న ప్రిన్సిపల్**

**రాజకీయ నాయకులు చెప్పిన వారికే ప్రిన్సిపల్ సీట్లు ఇస్తున్నారా..**

**అసలైన నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి ఎక్కడికి వెళ్లాలి..**

**నిరుపేద విద్యార్థినిలు రోడ్డున పడాల్సిందేనా...**

**దేవనకొండ, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**



తల్లిదండ్రులు లేని పిల్లలు, ఒంటరిగా ఉన్న పిల్లలు, బడి బయట పిల్లలకు విద్యను అందించడానికి భారత ప్రభుత్వం యొక్క 60:40 ఆర్థిక సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ప్రధాన విద్యా సంస్థల్లో కస్తూర్బా పాఠశాల ఒకటి.ప్రధానంగా అన్ని విద్యాపరంగా వెనుకబడిన బ్లాకులలో ప్రాథమిక స్థాయి వరకు విద్యను అందించడానికి బాలికల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ పథకాన్ని 2004-05 విద్యా సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్రారంభించింది. అయితే దేవనకొండ మండలంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో అసలైన నిరుపేద విద్యార్థినిలకు సీట్ల కేటాయించకపోవడం అన్యాయమన్నారు. మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకోవడానికి అర్హత లేని విధంగా ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యకాలంలోనే కొందరు రాజకీయ నాయకులు పలుకుబడి ఉపయోగించినందున ప్రిన్సిపాల్ కొందరికి సీట్లు కేటాయించిందని తల్లిదండ్రులు మనోవేదన తో బాధపడుతున్నారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బా లో అసలైన అర్హులైన పేద విద్యార్థులకు సీట్లు ఇవ్వకుండా రాజకీయ పలుకుబడి ఉన్న వారికే సీట్ల కేటాయించడం అన్యాయం అన్నారు.కేవలం రాజకీయ పలుకుబడి మరియు కస్తూర్బా పాఠశాలలో పనిచేసే అధ్యాపకుల బంధువులు విద్యార్థులకు,వారికి తెలిసిన విద్యార్థులకు సీట్లు ఇవ్వడం అన్యాయమన్నారు. జిల్లాలోని అత్యంత వెనుకబడిన, అనునిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న ప్రాంతం దేవనకొండ మండలం అందులో ఎక్కువగా వలసలు వెళ్లే ప్రాంతం ఏదైనా ఉంది అంటే అది దేవనకొండ మండలమే.ఇక్కడి ప్రజలు బ్రతకడానికి బెంగళూరు, హైదరాబాద్, గుంటూరు, కడప వంటి ప్రాంతాలకు వలసలు వెళుతుంటారు. మండల ప్రజలు బడికి వెళ్లే పిల్లలను కూడా వెంటబెట్టుకొని వెళతారు. వలసలు వెళ్లే వారిలో కొంతమంది బాలికల విద్యార్థుల తల్లిదండ్రులు కస్తూర్బా స్కూల్లో విడిచే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ సంవత్సరం ఆ తల్లిదండ్రుల ప్రయత్నం ఫలించడం లేదు. ఈ పాఠశాలలో ఒక్కో తరగతికి సంబంధించి 40 విద్యార్థినీలు మాత్రమే ఉండాలని రాష్ట్రస్థాయి అధికారులు చెప్పడంతో, ఒక్క విద్యార్థినిని కూడా ఎక్కువ చేర్పించుకోమని, మా చేతుల్లో ఏమీ లేదని, విజయవాడ నుండే సెలెక్ట్ లిస్టు వచ్చిందని కస్తూర్బా ఉపాధ్యాయులు చెప్పడంతో విద్యార్థినిల తల్లిదండ్రులు కస్తూర్బా పాఠశాలల చుట్టూ, కర్నూలు కస్తూర్బా జిల్లా అధికారుల కార్యాలయాల చుట్టూ తిరుగుతూ మా పిల్లలను స్కూల్లో చేర్పించుకోవాలని, చదువుక నేందుకు అవకాశం కల్పించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాధేయపడుతున్నారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆన్లైన్ లో వీరికి ఇష్టం వచ్చిన వారికే పాఠశాలలో సీట్లు కేటాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు చదువుకోవటానికి సీట్లు ఇవ్వకపోతే విద్యార్థులు చదువుకు దూరమై రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

# పేదలకు భరోసా కల్పించడమే సిఎం చంద్రబాబు ధ్యేయం





**పింఛన్లు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి**

**నందికొట్కూరు, జులై 01 (పీపుల్స్ మోటివేషన్):-**

నిరుపేద, బడుగు వర్గాలకు భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయం అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, కొణిదేల గ్రామాల్లో వృద్ధులు, వితంతు, దివ్యాంగులు, తదితర లబ్ధిదారులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో పేదల ప్రభుత్వం ఏర్పడిందని, అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా టీడీపీ, జనసేన, బిజెపి సంకీర్ణ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమాన దృష్టితో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని బైరెడ్డి అన్నారు.

## అహోబిలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ

**పింఛన్ పంపిణీలో పాల్గొన్న టిడిపి నేతలు**



**ఆళ్లగడ్డ, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహోబిలం గ్రామంలో ఎమ్మెల్యే శ్రీమతి భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులుగూడూరు సంజీవరాయుడు అహోబిలం మాజీ సర్పంచ్ పెనుగొండ వీరభద్రుడు రమణ గౌడ్, పగడాల గంగాధర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు, వితంతువులకు సార్వత్రిక ఎన్నికల హామీలో ఒకటైన పెన్షన్ల పంపిణీ సోమవారం ఉదయం పెన్షన్ దారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేయడం జరిగింది. వృద్దులు,వితంతువులు, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న వారి కష్టాలను తీర్చటం, ఆర్థిక భరోసా కల్పించడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం పెన్షన్లు పెంచి ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా పెన్షన్ దారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,ప్రజలు పెన్షన్ల పంపిణీ పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**రుద్రవరం, జులై 01 (పీపుల్స్ మోటివేషన్):**



మండల కేంద్రం రుద్రవరంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి నాయకులు సోమవారం పంపిణీ చేశారు. కూటమి నాయకులు పోలా గురుమూర్తి, తాలూకా సోషల్ మీడియా వైస్ ప్రసిడెంట్,మండల్ సోషల్ మీడియా ఇంచార్జ్ గుర్రప్ప, ఏరువా కృష్ణమూర్తి, చేతుల మీదుగా వృద్ధులు వితంతువులు వికలాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇందులో భాగంగా పెన్షన్లను 3000 నుంచి 4000 వరకు పెంచి ఏప్రిల్ నుంచి ఇవ్వాల్సిన 3000 కలుపుకొని మొత్తం 7000 ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందరూ పండగ చేసుకోవాల్సిన రోజు

**ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి...**

**ఆలూరు, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశల మేరకు ఆలూరు నియోజకవర్గం, ఆరు మండలలో జరిగిన పెన్షన్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న అలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి వీర భద్ర గౌడ్ గ్రామంలో వృద్దులు అందరూ ఈ నెల మాకు 7000 రూపాయలు అందించి మా ఇంట్లో చంద్రబాబు నాయుడు గారు మా పెద్దకొడుకు గా నిలిచారు. అని చెప్పి చాలా ఆనందంగా ఉంది అని తెలియజేసారు. ఈ సందర్భంగా వీర భద్ర గౌడ్ మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అంటే చెప్పింది చేసే ప్రజా నాయకుడు ప్రభుత్వం రాగానే పెన్షన్ పెంచుతా అని చెప్పాడు చెప్పినట్టుగానే చేశాడు గత ప్రభుత్వంలో లాగా ప్రతి సంవత్సరానికి ?250 లాగా ఇచ్చే ప్రభుత్వం తెలుగుదేశం కాదని తెలియజేశారు. ఈనెల ప్రతి ఒక్క అవతాతకు 7వేల రూపాయలు పెన్షన్ ఇచ్చి ప్రతి ఒక ఇంటికి పెద్ద కొడకా నిలిచాడని ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ తెలియజేశారు. ప్రభుత్వం రాగానే పెన్షన్ పెంచుతా అని చెప్పాడు చెప్పినట్టు గానే చేసాడు. గత ప్రభుత్వంలో లాగా ప్రతి సంవత్సరానికి 250 రూపాయలు లాగా ఇచ్చే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం కాదు అని తెలియజేసారు. ఈ నెల ప్రతి ఒక్క అవ్వ,తాతకు 7000 రూపాయలు పెన్షన్ ఇచ్చి ప్రతి ఒక్క ఇంటికి పెద్దకొడుకుగా నిలిచాడు అని తెలియజేసారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# పేదలకు భరోసా కల్పించడమే చంద్రబాబు ధ్యేయం








### పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి

**డోన్, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

డోన్, ప్యాపిలి, బేతంచెర్ల మండలాలలో ఎమ్మెల్యే సూర్యప్రకాష్ రెడ్డి ఉదయం డోన్ మండలం కొచ్చేరువు, ప్యాపిలి మండలం కౌలుపల్లి, బూరుగల గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో పాల్గొని వృద్దులు ,వికలాంగులు వితంతువులకు పెన్షన్లు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు రాష్ట్రంలో ఒక పండగ వాతావరణం ఉందని ఎన్టీఆర్ హయాంలో నెలకు రూ.35చొప్పున పింఛన్ అందించడం ప్రారంభించారని.. అది క్రమంగా పెంచుకుంటూ నేడు నాలుగు వేల రూపాయలకు తీసుకెళ్లిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా ఒక చంద్రబాబు కే ఉందని అన్నారు. గతంలో రూ.35 ఉన్న పెన్షన్ ను చంద్రబాబు రూ.75కు పెంచారన్నారు. వైఎస్ 2004 ఎన్నికల ప్రచారంలో 2వందల రూపాయలు పింఛన్ ఇస్తామని చెప్పి 25రూపాయలు మాత్రమే పెంచారన్నారు. 2014 లోచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్లను రూ.1,000కి పెంచారన్నారు. ఆ తర్వాత రూ.1,000 నుంచి రూ.2వేలు చేసింది కూడా చంద్రబాబేనన్నారు. ఐదేళ్లలో 10రెట్లు పెంచి ఒక రికార్డు సృష్టించారన్నారు. వృద్ధులు, వికలాంగులకు మాత్రమే కాకుండా మత్స్యకారులకు, డప్పు కళాకారులకు ,చేనేతలకు కూడా పింఛన్లు ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన 2014 నాటికి 39,27,521 పెన్షన్లు ఉండగా.. 2019 మార్చి నాటికి 54.25 లక్షలకు పెంచామన్నారు. గతంలో జగన్ 3వేల రూపాయల పింఛన్ ఇస్తామని చెప్పి.. ప్రతి ఏడాది 250రూపాయలు మాత్రమే పెంచారన్నారు. తాము ఎన్నికల ముందు చెప్పినట్టు.. ఇప్పుడు నాలుగు వేల రూపాయలు పింఛన్ అందిస్తున్నామన్నారు. ఏప్రిల్ నుంచే ఈ పెంపును వర్తింప జేస్తూ జులై నెలలో ప్రతి పింఛన్ దారునికి 7వేల రూపాయలు ఇస్తున్నట్టు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో చండపల్లిలో నాగేశ్వరావు యాదవ్, ఆలేబాద్ గ్రామంలోపరమేష్, మల్లికార్జున, జలదుర్గం గ్రామంలో ఆర్ ఈ నాగరాజ్, ప్యాపిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగండికోట రామసుబ్బయ్య, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ రామ్ మోహన్ యాదవ్, నడిగడ్డ నాగేంద్ర. మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణమూర్తి, కొంగనపల్లి మధు, గండికోట పెద్ద రామాంజనేయులు, కలచట్ల గ్రామంలో జక్కుల ప్రసాదు,రమేష్ రెడ్డి, జనసేన నాయకులు సునీల్, భీమన్నా, కలచట్ల ఎస్సీ కాలనీ వెంకట్ రాముడు,మహేంద్ర, తిమ్మ నాగేంద్ర మాజీ సర్పంచ్ రామాంజనేయులు వీరితోపాటు ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి గడపగడపకు వెళ్లి పింఛన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## కుంకనూరు గ్రామంలో పింఛన్లు పంపిణీ పండుగ వాతావరణం





**దేవనకొండ, జూలై 1 (పీపుల్స్ మోటివేషన్) :**

దేవనకొండ మండలంలోని కుంకునూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకుల ఎన్డీఏ కూటమి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆలూరు నియోజకవర్గ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది మరియు సర్పంచు టిడిపి నాయకులు జనసేన నాయకులు బిజెపి నాయకులు కలిసి పెన్షన్ పంపిణీ విధానాన్ని ఉదయాన్నే ఆరు గంటలకే ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచాలు పేల్చి కేకులు కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి పాలాభిషేకం చేసి ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంతో సంతోషంగా ఘనంగా జరుపుకోవడం జరిగింది పెన్షన్ పంచే విధానం లో వృద్ధాప్య లకు వితంతువులకు ట్రాంజెండర్(4000) 7000 మరియు వికలాంగులకు 6000 రూపాయలుడయాలసిస్ వాళ్లకు పదివేల రూపాయలు, వీల్ చైర్ కు పరిమితమైన వాళ్లకు బెడ్ రెస్ట్ వాళ్లకు 15000 రూపాయలు, ఈ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి పెన్షన్ నిధులను ఈ కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిసి ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త వెళ్లి పంపిణీ చేయడం జరిగినది ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని వృద్ధాప్యీలు వితంతువులు వికలాంగులు కొనియాడారు ఈ కార్యక్రమాన్ని జరపడం చాలా సంతోషదగ్గ విషయమని కొనియాడారు ఏం డి ఏ కూటమి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో బిజెపి పార్టీ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రజల కోరిక మేరకే అన్ని సమస్యలు పరిష్కారానికై రాష్ట్రం ఎంతో పురోగతిని సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది సర్పంచులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు టిడిపి సీనియర్ నాయకులు టిడిపి నాయకులు టిడిపి కార్యకర్తలు గ్రామ ప్రజలు వృద్ధాప్యీలు మరియు వితంతువులు మరియు వికలాంగులు ఈ కార్యక్రమంలోనూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలియజేశారు.

## పింఛన్ తీసుకొని గంటకే మృతి చెందిన వృద్ధుడు



**నంద్యాల, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల మండలం పుసులూరు గ్రామలో సోమవారం గుమ్మడి పెద్ద సుబ్బారాయుడు (75) వృద్ధాప్య పింఛన్ తీసుకొని గంట తర్వాత మృతి చెందారు. గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్ గుమ్మడి పెద్ద సుబ్బారాయుడు ఇంటికి వెళ్లి సిఎం చంద్రబాబు పెంచిన 7000 వేల రూపాయలు అందించి వచ్చారు, గంట తర్వాత కుటుంబ సభ్యులు పెద్ద సుబ్బారాయుడు మృతి చెందినట్లు సచివాలయ సిబ్బందికి సమాచారం అందించారు.

## పింఛన్ల పంపిణితో లబ్ధిదారుల్లో సంతోషం

### టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్



**కర్నూలు, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

కర్నూలు నగరంలోని 25వ వార్డు బిర్లాగడ్డలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఆదేశాల మేరకు పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్ తెలిపారు. పింఛన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఎంతో సంతోషం వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏమ్మెల్సీ బి.టి నాయుడు, మున్సిపల్ కమిషనర్ భార్గవ తేజ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, కే.వి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విపక్షాల నోరుమూయించేందుకు కుట్ర

### దర్యాప్తు సంస్థల దుర్వినియోగం ఆపాలి
### పార్లమెంట్ ముందు విపక్ష ఎంపిల ఆందోళన

**న్యూఢిల్లీ,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

ప్రతిపక్ష నాయకులను లక్షంగా చేసుకోవడానికి కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రభుత్వం దుర్వినియోగం చేయడాన్ని వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమి ఎంపీలు సోమవారం పార్లమెంట్ ప్రాంగణంలో నిరసన తెలిపారు. పార్లమెంట్‌లో మకర ద్వారానికి దారితీసే మెట్టపైన నిలబడి లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతోపాటు కాంగ్రెస్, టిఎంసి, ఆప్‌తోసహా ఇండియా కూటమి ఎంపీలు నిరసన తెలిపారు. ప్రతిపక్షం నోరు మూయించడానికి దర్యాప్తు సంస్థల దుర్వినియోగాన్ని నిలిపివేయాలి, బిజెపిలో చేరి అవినీతికి లైసెన్సు తెచుకోండి అన్న నినాదాలు గల ప్లకార్డులను వారు ప్రదర్శించారు. జైలులో నిలబడి ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ ఫోటోలతో కూడిన పోస్టర్లను ఆప్ ఎంపీలు కొందరు ప్రదర్శించారు. ఎక్సైజ్ పాలసీ కేసులో కేజీవ్రాల్‌ను జులై 12 వరకు జుడిషియల్ కస్టడీకి అప్పగిస్తూ స్థానిక కోర్టు జూన్ 29న ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో ప్రతిపక్ష ఎంపీలు ఈ నిరసన చేయడం గమనార్హం. మనీ లాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేయడంతో బిర్సా ముండా జైలులో ఉన్న జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో గత శుక్రవారం విడుదలయ్యారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం | జులై | 02 | 2024


## ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు చిత్రపటాలకు పలాభిషేకం



**ఆత్మకూరు, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

సామాజిక పింఛన్లు వృద్ధులకు, వితంతువులకు, హిజ్రాలకు 3,000 నుండి 4000 రూపాయలు, వికలాంగులకు 3000 నుండి 6000 రూపాయలకు, డయాసిస్ వాళ్లకు 10,000,రూపాయలు మరియు మంచానికే పరిమితమైన వికలాంగులకు 15వేల రూపాయలు పెంచుతామని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉదయము ఆరు గంటలకే సచివాలయ ఉద్యోగస్తులతో పాటు స్థానిక నాయకులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 6 గంటల నుండి పింఛన్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగినది. ఈరోజు పింఛన్ల పండుగ సందర్భంగా సామాజిక పింఛన్లు పెంచినందుకు జీవనజ్యోతి వికలాంగుల సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయం దగ్గర వికలాంగులతో కలిసి గౌరవ ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు ఎం వేణుగోపాల్, గౌరవ అధ్యక్షులు, ఎన్ఎస్ జిలాని, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి. మస్తాన్ వలి చెన్నయ్య, ఎం రసీదు, రహిమాన్, అల్లా వికాస్, మాలిక్ భాష, శంకర్ సింగ్, అహ్మద్, రవణమ్మ, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిసి సంక్షేమ అధికారి అవినీతిపై విచారణ కమిటీ వేయాలి

**పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్**

**కర్నూలు, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

వార్డెన్స్ నుండి అవినీతికి పాల్పడిన కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకట లక్ష్మమ్మ ను సరెండర్ చేసి విచారణ జరపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్, నగర అధ్యక్షుడు దామోదర్ డిమాండ్ చేశారు. కర్నూల్ పట్టణంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో మాన్యువల్ ఉండడం వలన కర్నూలు జిల్లా వ్యాప్తంగా బీసీ సంక్షేమ హాస్టల్లో వార్డెన్స్ గా విధులు నిర్వహిస్తున్న వారి నుంచి ముడుపుల కోసం వార్డెన్లను మానసికంగా వేధిస్తుందని అన్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 9,000 మంది విద్యార్థులు సంక్షేమ హాస్టల్ లో విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు వారి నుంచి నెలకు ఒక్కొక్కరికి 25 రూపాయల చొప్పున తనకి ఇవ్వాల్సిందే అని వార్డెన్ల నుండి కొన్ని లక్షల రూపాయలు వసూలు చేసిందని అన్నారు. ముడుపులు చెల్లించుకోలేని వారిని పలు కారణాలతో సస్పెండ్ చేస్తూ ప్రమోషన్ లిస్టులో ఉన్న వాళ్లను కూడా మీకు ప్రమోషన్ ఎలా వస్తుందో నేను చూస్తాను కమిషనరేట్ లో పై అధికారులు నాకు చాలా మంది తెలుసు వారి ద్వారా మీ ప్రమోషన్లు రద్దు చేపించి సస్పెండ్ చేపిస్తానని అన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన ఉద్యోగులను చిన్నచూపు చూస్తుందని అన్నారు. 2022-2023 సంవత్సరానికి సంబంధించి బదిలీలలో చాలా అవినీతి జరిగిందని అన్నారు. ఒక హాస్టల్ కు వార్డెన్ గా ఉన్న వారిని ఇంకొక హాస్టల్ ఇన్చార్జిగా మార్చాలంటే లక్షల్లో ముడుపులు చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఉందని వారు అన్నారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా ఉంటూ అవినీతి అక్రమాలు చేస్తూ ఉన్నతాధికారులు ఎవరైనా ప్రోటోకాల్ పేరుతో జిల్లాకు వస్తే ఒక్కొక్క వార్డెన్ నుంచి వేళల్లో వసూలు చేస్తుందని వీటన్నిటి పైన ఎంక్వైరీ కమిటీ వేసి బీసీ సంక్షేమ జిల్లా అధికారి అయినటువంటి వెంకటలక్ష్మమ్మ గారిపై విచారణ జలపాలని ఉన్నారు. అదేవిధంగా ఆధారాలతో సహా రాష్ట్ర బీసీ సంక్షేమ కమిషనర్ కు అందజేస్తామని సందర్భంగా అన్నారు.

## బిజెపికి ప్రజలు గట్టి బుద్ధి చెప్పారు

**న్యూఢిల్లీ,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

'క్యాష్ ఫర్ క్యూరి ఆరోపణలు' కింద 17వ లోక్ సభ నుంచి బహిష్కృతు రాలైన టిఎంసి ఎంపీ మహువా మోయిత్ర లోక్ సభలో బిజెపి పై విరుచుకుపడ్డరు. మొన్నటి ఎన్నికల్లో ఆమె విజయం సాధించారు. 'నా గళం నొక్కేసినందుకు బిజెపికి మంచి శాస్తే జరిగింది' అన్నారు. 'ఇదివరలో నేను మాట్లాడటానికి లేచినప్పుడు నన్ను మాట్లాడనివ్వలేదు. అధికార పార్టీ ఓ ఎంపీ గళాన్ని నొక్కేసింది' అన్నారు. ' వారు నా గొంతుకను నొక్కేస్తే, ప్రజలు వారి నోరు మూయించారు. అంటే వారు 63 ఎంపీ సీట్లు కోల్పోయేలా చేశారు. ముఝే బిటానే కె చక్కర్ మే జనతా నే ఆప్కో బిటా దియా, ఆప్కే 63 ఎంపీస్ లాస్కర్ దియాఅంటూ చెప్పుకొచ్చారామె. పార్లమెంటులో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆమె మాట్లాడారు. ఇంకా ఆమె ఎన్నికల సంఘాన్ని కూడా తీవ్రంగా విమర్శించారు. బిజెపి ప్రవర్తనా నియమావళిని ఎన్నికల సంఘం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని అన్నారు. ' అధికార పార్టీ, ప్రధాని కారణంగా ఎన్నికల సంఘం ప్రవర్తనా నియమావళిని బిజెపి ఉల్లంఘించినా చూసి చూడనట్లు, విని విననట్లు వ్యవహరించింది. ఓటర్లే చివరికి ఛార్జీ తీసుకుని బిజెపికి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మౌలిక వసతులను గురించి విమర్శిస్తూ మీరు వందే భారత్ బుల్లెట్ రైళ్ల ప్రాజెక్టుకు రూ. 1.08 లక్షల కోట్లు ఎ÷-లానింగ్ ఇలా ఏడుస్తుందని దుయ్యబట్టారు.

# ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ భూముల్లో లేఅవుట్లు





**చూసి చూడనట్టు వదిలేస్తున్న సంబంధిత అధికారులు**

**ప్రభుత్వ భూములను లక్షల్లో సొమ్ము చేసుకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు**

**ఎన్నిసార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు**

**దేవనకొండ, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

దేవనకొండ టర్నింగ్ దగ్గర ప్రభుత్వ భూములను కొందరు అక్రమంగా లే అవుట్లు వేసి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారన్నారని దళిత నాయకులు అన్నారు. దళిత నాయకులు ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను అధికారులు స్వాధీనం చేసుకొని మోడల్ స్కూల్, హాస్టల్ కు ఉపయోగించాలన్నారు. 44 గ్రామాల విద్యార్థులు హాస్టల్, మోడల్ స్కూల్ లేక విద్యకు దూరం అవుతున్నారు. ఈ ప్రభుత్వ భూముల్లో మండలం లో విద్యకు అవసరం అయ్యే భవనాలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం కల్పించాలని దళిత నాయకులు అన్నారు. మండల పరిధిలోని కుంకనూరు గ్రామ రెవెన్యూ కు సంబంధించి సర్వేనెంబర్ 597 ఇది గతంలో సర్వీస్ ఇనాం భూమిగా ఉండేది దీన్ని కొంతమంది అక్రమంగా సబ్ డివిజన్ల పేరుతో విక్రయం చేశారు తదనంతరం లే అవుట్లు వేసి పేద ప్రజలకు ప్లాట్ల రూపంలో అమ్ముకుని లక్షల్లో సంపాదించుకున్నారని వారన్నారు కేవలం ఇనాం భూములు సాగు చేసుకోవడానికి మాత్రమే తప్ప ఎలాంటి విక్రయాలు జరగకూడదు అని ఆయన అన్నారు దీన్ని అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారు అని ఆయన అన్నారు అలాగే 597 సర్వేనెంబర్ కు పక్కలో ఉన్న 591 పరంబోకు భూమి ఆరు ఎకరముల 59 సెంట్లు ఉన్నది ఈ భూమిని కూడా 597 పేరుతో పేద ప్రజలకు అమ్ముకొని కొంతమంది రియల్ ఎస్టేట్ లు ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు అలాగే 597లో ఉన్నటువంటి 10 ఎకరంలో 25 సెంట్లు కు బదులుగా ఉన్న భూమి కంటే ఎక్కువ భూమిని పెంచి 591 లో ఉన్న వంక పొరంబోకు భూమిని అక్రమంగా అమ్మేసుకుంటున్నారన్నారు అని అన్నారు ఈ విషయాన్ని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ చేసి అక్రమంగా వేసిన లేఔట్లను తొలగించి ప్రభుత్వ భూమిని కనబరచాలని అన్నారు ఇదిలా ఉండగా ప్రభుత్వం లో అక్రమంగా లేఅవుట్లు వేశారని అడ్డుకున్న మాపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బెదిరింపులకు పాల్పడుతున్నారని వారన్నారు ఈ విషయాన్ని త్వరలోనే జిల్లా అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు పొట్లపాడు సుధాకర్, పొట్లన్న వెంకటరాముడు, మాల మహానాడు కుంకునూర్ నాగరాజు, రమేష్, కొత్తపేట నరసింహుడు, జిల్లెడ బుడకల చెన్నకేశవ, పెద్దరాజు, హరి గద్దె రాళ్ల సూరి, మెడికల్ స్టోర్ తిమ్మయ్య, పొట్లన్న వెంకటస్వామి, కొత్తపేట మాదన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఫరూక్





**నంద్యాల, జులై 01 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల టౌన్ 10వ వార్డులో లబ్ధిదారుకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.. ఈ సందర్భంగా 10 వ వార్డు టిడిపి ఇంచార్జ్ గోవింద్ నాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో .. కల్పనా సెంటర్, బైరమల్ వీధిలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు కే దక్కిందని అన్నారు... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని.. ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని.. నేడు మా అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు నేడు పంపిణీ చేసామని అన్నారు. అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో, అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# లద్దాఖ్ ప్రమాదంలో చేవేంద్ర జవాన్ నాగరాజు మృతి

**కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్**

**మచిలీపట్నం,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

పెడన మండలం చేవేంద్ర గ్రామానికి చెందిన సాదరబోయిన నాగరాజు మరణవార్తతో జిల్లా మొత్తం శోకసంద్రంలో మునిగిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జిల్లా పోలీసు అధికారి అద్నాన్ నయీం అస్మితో కలిసి సైనికులు నాగరాజు స్వగ్రామమైన కృష్ణాజిల్లా పెడన మండలం చేవెంద్ర గ్రామంలోని నాగరాజు స్వగృహాన్ని సందర్శించి నాగరాజు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి తండ్రి సాదరబోయిన వెంకన్నను కాసేపు పరామర్శించి వారిని ఓదార్చారు. వారి కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాగరాజుకు 32 సంవత్సరాలని 10 సంవత్సరాల కిందటే సైన్యంలో చేరాడని తన రెండవ కుమారుడు శివయ్య కూడా పంజాబ్ సైన్యంలో పనిచేస్తున్నారని నాగరాజు తో పాటు ప్రస్తుతం భౌతిక కాయాన్ని తీసుకొని వస్తున్నారని కలెక్టర్కు వివరించారు. నాగరాజుకు భార్య మంగాదేవి, కుమార్తె ఆశ్రిత ఉన్నారన్నారు.కుటుంబ సభ్యుల ఆచారాల ప్రకారం అంత్యక్రియలు చేసేందుకు ఏర్పాటు చేసుకున్నారా లేదా అని కలెక్టర్ నాగరాజు తండ్రి వెంకన్నను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ అధికారితో కలిసి అంత్యక్రియలు జరుగు స్మశాన వాటికకు చేరుకొని అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు తదుపరి జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నాగరాజు మరణ వార్తతో కృష్ణ జిల్లా మొత్తం శోకసంద్రంలో మునిగి పోయిందన్నారు. శనివారం లడాక్ ప్రాంతంలోని షియోక్ నది ప్రవాహంలో ప్రమాదవశాత్తు నాగరాజు మృతి చెందారని అతని భౌతిక కాయాన్ని గన్నవరం విమానాశ్రయం నుండి వారి స్వగృహానికి తీసుకురావడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.నాగరాజు అంతిమయాత్ర గుడ్లవల్లేరు మండలం వడ్లమన్నాడు నుండి చేవెంద్ర గ్రామం వరకు సాగుతుందన్నారు.వారి కుటుంబ ఆచారాల ప్రకారం సైనికలాంచనాలతోనూ అంత్యక్రియలు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం చిత్రపటాలకు పాలాభిషేకం





**రుద్రవరం, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**

రుద్రవరం మండలం చిత్రేనిపల్లి గ్రామంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన పెన్షన్ లబ్ధిదారులు మరియు జనసేన, టిడిపి నాయకులు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని ఆళ్లగడ్డ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, టిడిపి నాయకుల మరియు సచివాలయం ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో అవ్వ తాతలకు ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ నుండి 4000 పెన్షన్ పెంచడం జరిగింది. గత మూడు నెలలు బకాయిలు కలిపి పెన్షన్ దారులకు మొత్తం కలిపి 7,000 పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన, టిడిపి నాయకులు ముద్దం నాగప్రసాద్, షేక్ రహంతుల్లా, అంగా రామలింగం, పగడాల సుబ్బారావు, దొడ్డి నరసయ్య, దూదేకుల ఇమాములు, జవాజి పెద్ద మధు, దూదేకుల పీరయ్య, గోపు సుబ్బారావు, మైలేరి గురప్ప, డిపి దస్తగిరి, దూదేళ్ళ నరసింహుడు, గువ్వల నరసింహారావు, మలికే చిన్నయ్య, పడకండ్ల నాగేంద్ర గౌడ్, గోపు కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్ల ప్రమేయం లేకుండానే ప్రతి ఇంటి గడపకు పెంచిన పెన్షన్లు అర్హులకు పంపిణీ..





### సచివాలయం సిబ్బంది ఉద్యోగుల ద్వారా ప్రజల సంక్షేమం పునరావృతం,పారదర్శకతకు పెద్దపీట కొట్టె మల్లికార్జున బిజెపి యువ నాయకులు

**డోన్, జులై 01 (పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునే దిశగా అడుగులు ముందుకు వేసిందని పేర్కొనవచ్చు. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియా తో మాట్లాడుతూ గత మూడు నెలలుగా మంజూరు అయిన పెన్షన్లు అర్హులకు పంపిణీ చేయడంలో తలెత్తిన ఇబ్బందులను అన్నింటినీ పటాపంచలు చేస్తూ ప్రజల సంక్షేమం కోసం మాత్రమే కూటమి ప్రభుత్వం పని చేస్తుందనీ నిరూపించారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రతి నియోజక వర్గంలో మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు కార్యకర్తలు మరియు ప్రభుత్వ సచివాలయం అధికార్లతో కలిసి ప్రతి ఒక్కరూ సమన్వయంతో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి ఇంటికి వెళ్లి హామీ ఇచ్చిన పెన్షన్లతో పాటు, గత మూడు నెలలకు పెంచిన నగదు తో కలిపి పంపిణీ చేశారు మొత్తం మీదుగా ఏకకాలంలో పెన్షన్లు 3000 నుండి 4000 కి మరియు దివ్యాంగులకు 6000 , పూర్తి స్థాయిలో వైకల్యానికి గురైన వికలాంగులకు 15000, కిడ్నీ, తలసేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు 10000 చొప్పున పంపిణీ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయిపోయినప్పటికి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వారి కళ్ళల్లో నుండి వచ్చినా ఆనందం మాటల్లో చెప్పలేనిది అని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము అభివృద్ధి వైపుగా అడుగులు వేస్తుందని ఆశా భావాన్ని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున వ్యక్తం చేశారు.

# పేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్





### జిల్లాలో జూలై ఒకటవ తేదీన 2 లక్షల 45 వేల 229 మంది వివిధ రకాల పెన్షన్ లబ్ధిదారులకు రూ.167.35 కోట్ల రూపాయల లబ్ధి

### ఉదయం 6 గంటల నుండే పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభం

### తొలిరోజే 100 శాతం పెన్షన్ లు పంపిణీ చేసే దిశగా అధికారులకు దిశా నిర్దేశం

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, జూలై 01 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద జిల్లాలో జూలై ఒకటవ తేదీన అర్హులైన 2 లక్షల 45 వేల 229 మంది వివిధ రకాల పెన్షన్ లబ్ధిదారులకు రూ.167.35 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక బుధవారపేట లోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద అర్హులైన లక్ష్మీదేవి, రంగస్వామి, నాగమ్మ లకు వృద్ధాప్య పెన్షన్లు, ప్రమీలమ్మ, రామేశ్వరి లకు వితంతవు పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూలై 1 వ తేది ఉదయం 6 గంటల నుండే జిల్లా అంతట ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందన్నారు. 100 శాతం పెన్షన్ పంపిణీ ఈరోజే పూర్తి చేసే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు...మొత్తం నాలుగు రకాల క్యాటగిరీల పింఛనుదారులలో, 11 సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్ దారులకు మొత్తం రూ.7000/- అంటే జులై మాసానికి సంబంధించి రూ.4000/- మరియు ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించి నెలకు రూ.1000 చొప్పున బకాయిలు మొత్తము రూ.3000/- లు పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.. మిగిలిన క్యాటగిరీలకు ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేస్తున్నమని కలెక్టర్ తెలిపారు... లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి సచివాలయం సిబ్బందితో పెన్షన్ల ను పంపిణీ చేస్తున్నామని, పెన్షన్ నగదు పంపిణీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రాసిన సందేశం లేఖను కూడా లబ్దిదారులకు అందజేసే విధంగా సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. మండలాలలో పెన్షన్ల పంపిణీ ప్రక్రియను పర్యవేక్షణ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మండలాల ఎంపిడిఓ లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ గారి వెంట మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపాడు గ్రామంలో మొదలైన పెన్షన్ల పండుగ

**గడివేముల, జులై 01 (పీపుల్స్ మోటివేషన్) :**





ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకసారి మాట ఇచ్చాడంటే చేసి చూపుతారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు పింఛన్ ఒకేసారి వేయి రూపాయలు పెంచడంతో పాటు, దివ్యాంగులకు 3000 నుంచి 6000 పెంచారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించి పెంచిన 3000 తో పాటు జూలై నెల పింఛన్ 4000 కలిపి లబ్ధిదారులకు 7000 రూపాయల మొత్తాన్ని సచివాలయం సిబ్బంది ద్వారా తిరుపాడు టీడీపీ నాయకులు బివిఎన్ రాజు(నియోజకవర్గం ఐటీడీపి ఉపాధ్యక్షులు) ఆధ్వర్యంలో పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బాలమద్దులు పాల్గొన్నారు.

# ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే వైద్యులు

### కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు

**కర్నూలు, జులై 01 (పీపుల్స్ మోటివేషన్):-**



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్లకు కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు.. పార్లమెంట్ సమావేశాలలో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ ఓ ప్రకటనలో వైద్యులకు విషెస్ తెలియజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, విద్యావేత్తగా మరియు రాజకీయవేత్తగా సేవలందించిన ప్రముఖ మరియు అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన వైద్య నిపుణుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ స్మారకార్థం జూలై 1ని భారతదేశం జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుం టుందన్నారు.. తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారన్నారు.. ఇక వైద్యులు అందించే సేవలు ఎనలేనివన్న ఎం.పి నాగరాజు..ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే డాక్టర్లు అని కొనియాడారు.

# క్రిమినల్ చట్టాల్లో మార్పులు..

### నూతన చట్టాలపై అవగాహన కల్పిస్తున్న శ్రీరంగాపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు




**శ్రీరంగాపూర్ /వనపర్తి, జులై 01 (పీపుల్స్ మోటివేషన్):-**

మైనర్‌పై అత్యాచారం కేసులో నిందితుడికి మరణశిక్ష, గ్యాంగ్ రేప్ కేసులో నిందితులకు 20 ఏళ్ల జైలు శిక్ష. ఎఫ్ఐఆర్ నమోదైన 90 రోజుల్లో కేసుకు సంబంధించిన అప్‌డేట్స్ కచ్చితంగా నమోదు చేయాలి.కేసు విషయంలో మైనర్లు, మహిళలు, సీనియర్ సిటిజన్స్‌కు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేస్తే ఏడాది జైలు శిక్ష.ఆర్గనైజ్డ్ క్రైమ్స్ విషయంలో కొత్త చట్టం రూపకల్పన. తీవ్రవాదాన్ని పూర్తిస్థాయిలో పేర్కొన్న కొత్త చట్టం. రాజద్రోహంపై పూర్తిగా రద్దయిన చట్టం. సంఘసేవ పేరుతో చేసే తీవ్రమైన చర్యలకు కూడా శిక్ష వేసే అవకాశం. కోర్టులో మొదటి వాదన జరిగిన 60 రోజుల్లో అభియోగాలు నమోదు చేయాల్సి ఉంటుంది. కేసులో వాదనలు పూర్తయిన 45 రోజుల్లో తీర్పు ఇవ్వాల్సిందే. అని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

**న్యూఢిల్లీ,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

లోక్‌సభలో చర్చ సందర్భంగా విపక్షనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యంగా ఉన్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ప్రతిపక్ష నేత పదవి చాలా బాధ్యతతో కూడుకున్నదని ఆయన పేర్కొన్నారు. అలాంటి పదవిని తొలిసారిగా చేపట్టిన రాహుల్ గాంధీ ఇటువంటి బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. మోదీ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం లోక్‌సభలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ నేపథ్యంలో రాహుల్ విమర్శలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేకర్ల సమావేశంలో తీవ్రంగా స్పందించారు. అగ్నివీరుల పథకాన్ని ప్రవేశపెట్టిన బీజేపీ ప్రభుత్వంపై రాహుల్ చేసిన ఆరోపణలను ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఖండించారు. అగ్నివీరులను వాడుకొని వదిలేసే కార్మికులగా ఆయన అభివర్ణించారన్నారు. అలాగే ఈ పథకంలో చేరిన వారిలో.. ఒకరు పెన్షన్ అందుకుంటూరు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । జులై । 02 । 2024



# డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు అవసరం





**ప్రతి శుక్రవారము నీటి తొట్టెలను ఖాళీ చేసి ఆరిన తర్వాత మరల నీరు నింపుకోవాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు, జూలై 01 (పీపుల్స్ మోటివేషన్):-**

డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రతి శుక్రవారం నీటి తొట్టెలను శుభ్రం చేసి ఆరిన తర్వాత మళ్లీ నీరు నింపడం ద్వారా డెంగ్యూ వ్యాధిని ప్రాథమిక దశలో అరికట్టే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా తీసుకోవాల్సిన నివారణ చర్యలకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు గాను ఇంటిలో ఉన్న నీటి నిల్వల మీద దోమలు గ్రుడ్లు పెట్టకుండా మూతలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండ జాగ్రత్త వహించాలన్నారు. నీటి తొట్టెలను ప్రతి శుక్రవారము ఖాళీ చేసి ఆరబెట్టి మరల నింపుకోవాలన్నారు. ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండీషనర్లు, ఫ్లవర్ వాజ్లు, జంతువులు, పక్షులు నీరు త్రాగటం కోసం ఉంచే తొట్టెలలోని నీటిని మూడు రోజులకొకసారి మారుస్తూ ఉండాలన్నారు. కుళాయిల వద్ద నీరు నిల్వ ఉంచకుండా ఓవర్ హెడ్ ట్యాంకుల మీద మూతలు ఉంచాలన్నారు. డెంగ్యూ వ్యాధిని కల్గించు దోమ పగటిపూట మాత్రమే కుట్టుతాయని అందుకు శరీరాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులను ధరించాలని, నిదురించునపుడు దోమతెరలు ఉపయోగించాలన్నారు. దోమలు ఇంటిలోనికి రాకుండ కిటికీలు మరియు గుమ్మాల తలుపులకు జాలీలు బిగించాలన్నారు. డ్రైయిన్లలో అడ్డుగా వున్న వాటిని తొలగించి నీరు నిల్వ ఉండకుండా చూడడంతో పాటు దోమలు పుట్టకుండ, కుట్టకుండ పైన తెలిపిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ మధుసూదన్ రావు, డిఎం హెచ్ఓ ప్రవీణ్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అతి సారవ్యాధి నియంత్రణపై వైద్య అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టండి

**ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తప్పనిసరిగా ఓఆర్ యస్, జింక్ మాత్రలు అందుబాటులో ఉంచండి.**
**జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా**


**కర్నూలు, జూలై 01 (పీపుల్స్ మోటివేషన్):-**



ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు తప్పనిసరిగా ఓఆర్ యస్, జింక్ మాత్రలను అందుబాటులో ఉండేలా చూడాలని, అతి సారవ్యాధి నియంత్రణపై వైద్య అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంలో అతిసార వ్యాధికి సంబంధించిన వాల్ పోస్టర్లను కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఓ మధుసూదన్ రావు లతో కలసి ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 01వ తారీఖు నుండి ఆగస్టు 31 తారీఖు వరకు జరగబోవు "ఉధృత అతిసార వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, విలేజ్ హెల్త్ క్లినిక్ లో అదే విధంగా అంగన్వాడీ సెంటర్ లలో తప్పనిసరిగా ఓఆర్ యస్ -జింక్ మాత్రలను ఏర్పాటు చేసి అతిసార వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆశా కార్యకర్త తన పరిధిలోని 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలోనూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు డిస్ట్రిబ్యూట్ చేయాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల వాడకంపై పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. డయేరియా వ్యాధి వచ్చిన పిల్లలకు తప్పనిసరిగా 14 రోజులపాటు జింక్ మాత్రలు అందించాలని. డయేరియా వ్యాధి రెండు మూడు రోజులకు తగ్గిపోయినా కూడా జింక్ మాత్రలు 14 రోజులపాటు తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో భాగంగా 5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్న ఇళ్లకు ఆశా కార్యకర్తలు మరియు ఏఎన్ఎంలు వెళ్లినప్పుడు కమ్యూనిటీ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా తల్లులకు కార్యక్రమం పై పూర్తి అవగాహన కల్పించడంతో పాటుగా వారి ఇళ్లలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు డయేరియా వస్తే ముందుగా ఎవరిని సంప్రదించాలి,ఇళ్లలో ఓఆర్ఎస్ ద్రావణాన్ని ఎలా తయారు చేసుకోవాలి, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఏ ఏ ప్రదేశాలలో అందుబాటులో ఉంటాయి, 5 సంవత్సరాలలోపు పిల్లలలో డయేరియా వ్యాధి వచ్చినప్పుడు కనిపించే "ప్రమాద సూచికలు" ఏవి డయేరియా వ్యాధి వలన ప్రమాద సూచికలు కనిపించిన వెంటనే చికిత్స నిమిత్తం ఆ బిడ్డను ఎక్కడికి తీసుకొని వెళ్ళాలి,తల్లిపాలు తాగే పిల్లలకు డయేరియా వచ్చినయెడల తల్లిపాలు తాగించవచ్చు అనే విషయాన్ని తల్లులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో %ణవీడనూ% డాక్టర్ ప్రవీణ్ కుమార్. %ఖామీ% డాక్టర్ ఉమా,డిఎంఓ డాక్టర్ నూకరాజు, డెమో శ్రీనివాసులు శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులను త్వరగా పూర్తి చేయండి : ఎం.పి బస్తిపాటి నాగరాజు






**కర్నూలు, జూలై 01 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ని త్వరగా పూర్తి చేయాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రులు సోమన్న, రవనీత్ సింగ్ లతో పాటు రైల్వే బోర్డు ఛైర్మెన్ జయవర్మ సిన్హాను కోరారు..పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో ఉన్న ఎం.పి వారి వారి కార్యాలయాల్లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు...ఈ సందర్భంగా ఆయన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పనులకు సంబంధించి వారితో చర్చించారు.. అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ 2014 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కర్నూలు మండలంలోని పంచలింగాల గ్రామంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయగా ఇంత వరకు పనులు పూర్తి కాక మధ్యలోనే నిలిచిపోయాయన్నారు.. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రుల తో రైల్వే బోర్డ్ ఛైర్మెన్ దృష్టికి తీసుకెళ్లానన్నారు.. దీని పై స్పందించిన కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి సంబంధించిన పనులను తక్షణమే పరిశీలించి నివేదికను ఇవ్వాలని తన బృందాన్ని ఆదేశించినట్లు నాగరాజు తెలిపారు.

## మండలంలో పెన్షన్ల పంపిణీపండగ వాతావరణం







**దేవనకొండ, జూలై 01 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండలం కప్పట్రాళ్ల, కుంకునూరు, తెర్నేకల్, నేలతలమారి, వెలమకూరు, అలారుదిన్నే, నెల్లిబండ తదితర గ్రామలలో సచివాలయ అధికారులతో పాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకుల మధ్య పెన్షన్ పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ పెంచి అందరికీ పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయమని మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్, సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున, బత్తిని ఉచిరప్ప, లు అన్నారు. మండలంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఉదయం 6 గంటలకే ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బాణాసంచాలు పేల్చి, కేకులు కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఉత్సాహంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. వృద్ధులు, వితంతువులకు, 4 వేలు పెంచిన మూడు నెలలతో కలిపి 7వేలు, వికలాంగులకు 6వేలు, డయాలసిస్ వాళ్లకు 10 వేలు, పరిమితంగా మంచాన పడ్డ వారికి 15వేలు రూపాయలు, ఇవ్వడం జరిగిందనీ నాయకులన్నారు. చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ , బిజెపి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రజల కోరిక మేరకే అన్ని సమస్యలు పరిష్కారానికై రాష్ట్రం ఎంతో పురోగతిని సాధిస్తుందని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సచివాలయ సిబ్బంది, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

## ఖరీఫ్ కార్యాచరణపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో కలెక్టర్ డా. జి.సృజన**

**విజయవాడ,జూలై1(పీపుల్స్ మోటివేషన్):**

జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ప్రత్యేకంగా దృష్టిసారించి సీజన్ను విజయవంతం చేసేలా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. ÷రిళిమవారం కలెక్టరేట్లో కలెక్టర్ సృజన.. వ్యవసాయం, ఉద్యాన, పట్టు, పశుసంవర్ధక, మత్స్య శాఖలతో పాటు మార్క్ఫెడ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక అమలు, జిల్లాలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, భవిష్యత్తు అవసరాలు, విత్తనాలు, ఎరువుల నాణ్యత పరీక్షలు; సీసీఆర్సీ కార్డుల పంపిణీ, పంట రుణాలు తదితరాలపై సమావేశంలో చర్చించారు. జిల్లాలోని రైతులకు ప్రయోజనం చేకూర్చే విధంగా సక్రమమైన కార్యాచరణ ప్రణాళికతో ఖరీఫ్ సీజన్ సాగును విజయవంతం చేసేందుకు కృషిచేయాలన్నారు. ఎరువులు, పురుగు మందుల వినియోగంపై రైతులకు సరైన విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో సాగుచేస్తున్న ఉద్యాన పంటలు, సాగు విస్తీర్ణం, దిగుబడులు, మార్కెటింగ్ అవకాశాలు తదితరాలపై చర్చించారు. రైతు బజార్ల కార్యకలాపాలపైనా సమీక్షించారు. ఉద్యాన శాఖ ద్వారా చేపట్టిన వివిధ కార్యక్రమాలను కూడా సమీక్షించారు. పశుసంవర్ధక శాఖపై సమీక్ష చేస్తూ పశువులకు రోగనిరోధక టీకాలు, పశువుల దాణా, పశు బీమా, పశు సంచార ఆరోగ్య సేవా కేంద్రాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పట్టు, మత్స్య శాఖలకు సంబంధించి జిల్లాలోని కార్యకలాపాలపై కూడా కలెక్టర్ జి.సృజన సమీక్షించారు. వివిధ శాఖల పనితీరులో పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సృజన తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి డా. ఎస్.నాగమణెమ్మ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. కె.విద్యాసాగర్, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, సెరీకల్చర్ ఆఫీసర్ ఎన్.సత్యనారాయణ, మత్స్య శాఖ అధికారి పెద్దిరాజు, ఏపీఎంఐపీ పీడీ పి.ఎం.సుభానీ, ఏటీఎంఏ పీడీ యు.నరసింహరావు, మార్క్ఫెడ్ డీఎం కె.నాగమల్లిక, అగ్రీ ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కె.మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# కల్కి చిత్రానికి ఆదరణపై నాగ్ ధన్యవాదాలు

**ఇదో అరుదైన మూవీ అంటూ వీడియో విడుదల**


ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మంచి కలెక్షన్స్ సొంతం చేసుకుంటోంది. తాజాగా అమెరికన్ ఆడియన్స్‌కు దర్శకుడు కృతజ్ఞతలు చెప్పారు. ఓ ప్రత్యేక వీడియో విడుదల చేస్తూ.. సినిమాను ఆదరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. 'మా నుంచి వచ్చే ప్రతి సినిమాకు అమెరికన్ ఆడియన్స్ చాలా సపోర్ట్‌గా నిలుస్తున్నారు. మంచి సినిమాకు అండగా ఉంటారు. అందరికంటే ముందుగా 'కల్కి'ని ఆదరించారు. వారి చిత్రంగా భావించి సపోర్ట్ చేశారు. మీ స్నేహితులను, బంధువులను కూడా కల్కికి తీసుకెళ్లండి. ఎందుకంటే ఇలాంటి సినిమాలు చాలా అరుదుగా వస్తుంటాయి. వీటిని బిగ్‌స్క్రీన్‌పై చూస్తే వచ్చే ఆనందం ఎప్పటికీ గుర్తుంటుంది. ఇప్పటికే థియేటర్లో చూసినవాళ్లు దీన్ని ఎక్స్‌పీరియన్స్ చేసుంటారు' అంటూ చిత్రాన్ని సపోర్ట్ చేస్తున్నందుకు నాగ్ అశ్విన్ థ్యాంక్స్ చెప్పారు. ఇక ఈ చిత్రం ప్రీ బుకింగ్స్ సేల్స్‌లోనే ఓవర్సీస్‌లో రికార్డులు సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా వసూళ్ల విషయంలో కల్కి అక్కడ మరో ఘనత సాధించింది. నార్త్ అమెరికాలో అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. ఇప్పటివరకు



11 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. మొదటి వారంలోనే ఈ మార్క్‌ను చేరుకోవడం విశేషం. ఇంత తక్కువ సమయంలో ఏ భారతీయ సినిమాకు ఈ స్థాయి వసూళ్లు రాలేదని చిత్రబృందం తెలిపింది ఈ సినిమా మరెన్నో రికార్డులు సొంతం చేసుకోవడం ఖాయమని అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ప్రభాస్‌తో పాటు అగ్రతారల నటనపై సినీ, రాజకీయ ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. విజువల్ వండర్‌గా ఉందంటూ చిత్రబృందాన్ని అభినందిస్తున్నారు.

# బచ్చల మల్లి'గా అల్లరి నరేశ్

ఇటీవలే 'ఆ.. ఒక్కటీ అడక్కు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చారు అల్లరి నరేశ్. ఇప్పుడు 'బచ్చల మల్లి'గా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా నటిస్తున్న ఈ సినిమాని సుబ్బు మంగదేవి తెరకెక్కిస్తున్నారు. రాజేశ్ దండా, బాలాజీ గుత్తా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అమృత అయ్యర్ కథానాయిక. రావు రమేశ్, రోహిణి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఆదివారం అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఓ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఆ ప్రచార చిత్రంలో నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించారు. ఇంటి ముందు భగవద్గీత వినిపిస్తున్న మైక్ సెట్‌ను విసిరికొట్టడం.. బార్‌లో శత్రువులపై విరుచుకుపడిన తీరు.. ఈ చిత్రంలో ఆయన పాత్ర ఎంత మాస్‌గా కనిపించనుందో తెలియజేస్తున్నాయి. 'ఏయ్ ఎవడి కోసం తగ్గాలి.. ఎందుకు తగ్గాలి' అంటూ ఆఖర్లో నరేశ్ చెప్పిన డైలాగ్ ఆసక్తి రేకెత్తించేలా ఉంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా సెప్టెంబరులో ప్రేక్షకుల ముందుకు రానుంది. అల్లరి నరేశ్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం తన నుంచి ఓ కొత్త కబురు వినిపించింది. 'ఫ్యామిలీ డ్రామా' అనే చిత్రంతో ఓటీటీ వేదికగా ప్రేక్షకుల్ని మెప్పించిన మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అంటూ చిత్ర నిర్మాతలు విడుదల చేసిన కాన్సెప్ట్ పోస్టర్ ఆసక్తిరేకెత్తించేలా ఉంది. దీన్ని బట్టి ఇదొక వైవిధ్యభరితమైన కథతో రూపొందనున్నట్లు అర్థమవుతోంది. అంతేకాదు దీంట్లో నరేశ్ పాత్ర అందర్నీ ఆశ్చర్చపరిచే విధంగా ఉంటుందని తెలిసింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



# అజిత్ తాజా చిత్రం విడాముయర్చి




తమిళ స్టార్ నటుడు అజిత్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి'. ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. ఎంత వాడు గాని తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి. ఈ మూవీ నుంచి ఎప్పుడెప్పుడు అప్‌డేట్ వస్తుందా? అజిత్ లుక్ ఎలా ఉంటుందా అని ప్రేక్షకులు ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వారికి గుడ్ న్యూస్ అందిస్తూ మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఇక ఈ ఫస్ట్ లుక్ ప్రస్తుతం నెట్టింట హల్ చల్ చేస్తోంది. కోలీవుడ్ టాప్ ప్రొడక్షన్ హౌస్ లైకా ప్రొడక్షన్స్ అధినేత సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ చిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్, రెజీనా కసాండ్రా, అరవ్ కిజర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాబోతున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు




# కలెకక్షన్లలో దూసుకుపోతున్న కల్కి

**4రోజుల్లోనే రూ.555 కోట్ల మార్క్ టచ్**

టాలీవుడ్‌తో పాటు వరల్డ్ వైడ్‌గా కల్కి 2898 ఏడీ సత్తా చాటుతుంది. మొదటిరోజు నుంచే కలెక్షన్ల సూనామీ సృష్టిస్తున్న ఈ చిత్రం నాలుగో రోజు కూడా అదే రిపీట్ చేసింది. పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ లీడ్ రోల్‌లో తెరకెక్కిన ఈ సినిమాకు నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించగా వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో జూన్ 27 గురువారం ప్రేక్షకుల మందుకు వచ్చి మొదటి రోజు నుంచే భారీ వసూళ్లను రాబడుతుంది. ఓపెనింగ్ రోజే రూ.191.50 కోట్లు వసూల్ చేసిన సినిమా మూడు రోజుల్లోనే రూ.415 కోట్లు వసూళ్లను రాబట్టింది. ఇక తాజాగా ఆదివారం కలెక్షన్స్‌ను చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా 4రోజుల్లోనే రూ.555 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి ఐదో సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి- 1, 2, ఆర్‌ఆర్‌ఆర్, సలార్ పేరిటా ఉన్నాయి. విశేషం ఎంటంటే ఇందులో నాలుగు సినిమాలు ప్రభాస్‌వే కావడం విశేషం. మరోవైపు ఈ వారం టికెట్లు రేట్లు తగ్గనుండడంతో మూవీ కలెక్షన్లు మరింత పేరిగే అవకాశం ఉంది. సినిమాలో ప్రభాస్, దీపికా పదుకోణె, కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్, దిశా పటాని, రాజేంద్ర ప్రసాద్, శోభన తదితరులు ముఖ్యపాత్రల్లో నటించగా.. టాలీవుడ్ స్టార్ నటుడు విజయ్ దేవరకొండ అర్జునుడి పాత్రలో మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ ఒక యోధుడి పాత్రలో కనిపించాడు. ఇంకా వీళ్లే కాకుండా సీతారామం భామ మృణాల్ ఠాకూర్, మలయాళ నటి అన్నా బెన్, హాస్య నటుడు బ్రహ్మానందం, టాలీవుడ్ దర్శకులు ఆర్జీవీ, రాజమౌళి, జాతి రత్నాలు దర్శకుడు కేవీ అనుదీప్, ఫరియా అబ్దుల్లా, అవసరాల శ్రీనివాస్ తదితరులు ఇందులో నటించారు.

# నటుడు శివాజీ కొత్త సినిమా అనౌన్స్

మిడిల్‌క్లాస్ బయోపిక్ ద్వారా బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా తన సెకండ్ ఇన్నింగ్స్‌ను సక్సెస్ ఫుల్‌గా స్టార్ట్ చేశాడు టాలీవుడ్ సీనియర్ నటుడు శివాజీ. అయితే ఈ వెబ్ సిరీస్ తర్వాత మళ్లీ అదే బ్యానర్‌లో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు శివాజీ. ఆదివారం తన పుట్టినరోజు సందర్భంగా కొత్త మూవీ అనౌన్స్ చేసి అందరికీ సర్‌ప్రైజ్ ఇచ్చారు. శివాజీ నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ ఎస్ఎల్ఆర్ సందర్భంగా మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక ఈ పోస్టర్ చూస్తే.. లవ్ స్టోరీ అని తెలుస్తుంది. ఎస్ఎల్ఆర్ అనే వర్కింగ్ టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం త్వరలోనే షూటింగ్ ప్రారంభించనున్నట్లు తెలిపింది. మరోవైపు వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'కూర్మ నాయకి చిత్రంలో కూడా శివాజీ కీలక పాత్రలో నటించబోతున్నాడు.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com